# PADALA CHARITABLE TRUST (PCT)

Regd No. *0413/4/26/2003*

80(g) Tax Exempted - *F.No. CIT(E)/HYD/42(05)/80G/2017-18*

FCRA Registered - *010170337*

---

## Inauguration Event Report of

# Project CLAY

***Career guidance and Life skills Assistance to Youth***

| | |
|---|---|
| Date | 19-02-2019 |
| Venue | S. CH. V. P. M Degree College, Ganapavaram, W.G. Dist. AP |
| Sponsored By | Padma Pujitha Foundation, Visakhapatnam, AP |

## 1. Agenda – ఎజెండా

(A) 10: 30 AM to 11:00 AM– College Management & Chief Guest Speeches

(B) 11:00 AM to 01:00 PM – Life Skills Importance & Approach By PCT Team

(C) 01:00 PM to 01:30 PM – Q& A Session

(D) 01:30 PM – Vote of thanks

## 2. Attendees – హాజరైన వారు

College Staff & Members of both organizations PCT & PPF

## 3. Summary of the Event – ఈవెంట్ యొక్క సారాంశం

❖ **కార్యక్రమ ప్రారంభం**

కళాశాల యాజమాన్యం తరపున ఎకనామిక్స్ లెక్చరర్ **శ్రీ పి.అరవింద్ స్వామి** కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్య అతిధి గా కళాశాల ప్రిన్సిపాల్ **శ్రీ. M. శ్యాంబాబు** విచ్చేశారు. ప్రాజెక్ట్ CLAY ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఆ తరువాత ఇంచార్జ్ ప్రిన్సిపాల్ **శ్రీమతి. కె. పరమేశ్వరి** ప్రసంగించారు. ప్రాజెక్ట్ గురించి PCT ఇచ్చిన అతి కొద్ది సమాచారం ద్వారా దాని యొక్క స్వరూపాన్ని, విధి విధానాలను పూర్తిగా అర్ధం చేసుకుని ప్రాజెక్ట్ అవసరాన్ని , లాభాలను విద్యార్థులకు పదం పదం విడమరిచి అర్ధమయ్యేలా చెప్పటానికి కళాశాల యాజమాన్యం చేసిన ప్రయత్నం మెచ్చుకోదగినది. PPF బృందం ప్రతినిధి **శ్రీ. రఘు కిషోర్** PPF ప్రస్థానాన్ని వివరించి , విద్యార్థులు నేర్చుకోవడానికి కావాల్సిన జిజ్ఞాస అనే గుణాన్ని గురించి ఒక చక్కటి కథ ద్వారా సరైన సందేశాన్ని అందించారు.

❖ **ప్రాజెక్ట్ ఆశయం, పి.సి.టి. కార్యక్రమాలు**

మొదటగా PCT వ్యవస్థాపకులు **శ్రీ. సూర్య ప్రసాద్** కార్యక్రమ అజెండాను విద్యార్థులకు వివరించి, CLAY ప్రాజెక్ట్ యొక్క ఉద్దేశ్యాన్ని, ఆశయాన్ని , విధి విధానాల్ని మరొక్క సారి విద్యార్థులకు వివరించే ప్రయత్నం చేశారు. విద్యార్థి దశలో ఉన్న యువతీ యువకులు మట్టి ముద్దలు వలే ఉంటారని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా అటువంటి వారిని మెరుగైన పౌరులు గా మలచడం సాధ్యపడుతుందనే ఉద్దేశ్యం తోనే కళాశాల విద్యార్థులకు జీవన నైపుణ్యాలు మరియు కెరీర్ గైడెన్స్ ను అందించే కార్యక్రమానికి CLAY అనే పేరు ను పెట్టడం జరిగిందని వివరించారు. ప్రాజెక్టు లో భాగం గా PCT-CLAY బృందం సంవత్సరానికి కనీసం ఐదు సార్లు కళాశాలకు విచ్చేసి, కెరీర్ గైడెన్స్, జీవన నైపుణ్యాలు, వాటి అనుబంధ యాక్టివిటీస్ లలో శిక్షణ ను ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల ఆసక్తిని ని బట్టి కళాశాలకు చేసే విసిట్స్ పెరగవచ్చు అని తెలిపారు. శిక్షణ తీసుకునే విద్యార్థులు తమ తమ జూనియర్స్ కు ఈ విషయాల్లో తర్ఫీదు ను ఇచ్చే విధం గా ఎదిగి, CLAY కార్యక్రమాన్ని ఒక మూడు సంవత్సరాల తరువాత సంపూర్ణం గా తామే నడిపే విధం గా విద్యార్థులు తయారు కావాలన్నది తమ ఆశయం అని చెప్పారు.

తరువాత **అక్షరాస్యత కు విద్య** కు మధ్య వ్యత్యాసాన్ని, **Knowledge-Skill-Attitude** ప్రాముఖ్యతను CLAY వంటి ప్రాజెక్టుల ద్వారా ఎలా తెలుసుకోవచ్చో వివరించారు. అలానే PCT ప్రాజెక్టుల గురించి ప్రోమో వీడియోల ద్వారా విద్యార్థులకు అవగాహన కలిపించటం జరిగింది.

### ❖ ప్రాజెక్ట్ ఆవశ్యకత, విధానం

పి.సి.టి. ప్రాజెక్ట్ లీడ్ **శ్రీమతి. దీప్తి** జీవన నైపుణ్యాలు విద్యార్థుల వ్యక్తిగత మరియు వృత్తి పరమైన జీవితాలలో ఎంత అవసరమో వివరించారు. జీవన నైపుణ్యాల శిక్షణ, కెరీర్ గైడెన్స్ విడి విడి గా ఉండదని అవి రెండూ ఒక దానితో మరొకటి ముడి పడిన అంశాలని చెప్పారు. మనలో చాలా మంది లో దాగి ఉండే సహానుభూతి (Empathy) అనే జీవన నైపుణ్యం వ్యక్తిగత జీవితం లోనే కాకుండా వృత్తిపరంగాను ఎలా ఉపయోగపడుతుందో ఉదాహరణల తో, కథలతో వివరించారు. CLAY ప్రాజెక్టు ద్వారా ఇటువంటి మరెన్నో జీవన నైపుణ్యాలను విద్యార్థుల నుండి వెలికితీయవచ్చు అని భరోసాను ఇచ్చారు. తాను వివరించే ప్రతీ అంశం లో విద్యార్థులను ఇన్వాల్వ్ చేస్తూ ప్రశ్నలు అడుగుతూ, Walking Styles వంటి activities చేయించడం ద్వారా విద్యార్థులు తమ తమ comfort zones ను విడిచిపెడితే చాలా కొత్త విషయాలను నేర్చుకోవచ్చని తెలిపారు. CLAY కార్యక్రమం ఆశయం కూడా అదేనని వివరించారు.

### ❖ LEARNING THROUGH EXPOSURE

PCT సభ్యులు **డా. గణపతి & శ్రీ. వంశీ** Career అనే పదానికి విద్యార్థులు ఇచ్చే నిర్వచనం పైన చర్చ నడిపారు. తగినన్ని స్పందనలను విన్న తరువాత కెరీర్ అనగా తమకు నచ్చిన పని చేస్తూ , ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయటం అని తమ నిర్వచనాన్ని వివరించటం జరిగింది. జీవన నైపుణ్యాల మెరుగుపరుచుకోవడమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా ఒక సంపూర్ణ వ్యక్తిగత, వృత్తి పరమైన అభివృద్ధిని ఎలా సాధించవచ్చో వివరించారు. దీని కోసం BOOK CLUB, SPEAKERS CLUB లాంటి విధానాలను అనుసరించవచ్చని సూచించారు. మన వద్ద ఉన్న నైపుణ్యాలను, జ్ఞానాన్ని ప్రాజెక్ట్ VIP (Volunteer in Public Service) ద్వారా సమాజం లో ఉన్న సమస్యల పరిష్కారానికి విద్యార్థి దశ నుండి పనిచేయటం వలన నాయకత్వపు లక్షణాలను పెంపొందించుకోవచ్చని, తద్వారా Personal, Professional Development తో పాటు Social Development కు దోహదం చేసిన వారం అవుతామని వివరించారు. కళాశాల లో BOOK CLUB, SPEAKERS CLUB వంటివి నిర్వహించటానికి నాయకత్వం వహిస్తామని కొందరు ద్వితీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు ముందుకొచ్చారు.

### ❖ QUESTION & ANSWER SESSION

**Q & A సెషన్** లో విద్యార్థులు తమ స్పందనలను తెలిపారు.

## 4. Observations – పరిశీలనలు

- ✓ గ్రామీణ వాతావరణంలో పెరిగిన విద్యార్థులు కనుక మొదట్లో మాట్లాడానికి సంకోచించినా, కార్యక్రమం మొదలయిన కొద్ది సేపటికి వారు తమ భావాలను వ్యక్త పరుచుటకు, కృత్యాలలో పాల్గొనటానికు ఆసక్తి కనపరిచారు
- ✓ తమ స్పందలనలను చాలా బాగా వ్యక్తపరిచి, నాయకత్వ లక్షణాలు కలిగిన కొంత మంది పేర్లు, కాంటాక్ట్ నంబర్స్ తీసుకోవడమయినది. ఈ విద్యార్థి నాయకుల ద్వారా పీర్ లెర్నింగ్ అనే అంశాన్ని మెరుగుపరిచే అవకాశం ఉంది.
- ✓ కళాశాల యాజమాన్య మంచి సహకారం అందించారు. అందరి అధ్యాపకుల లోను పిల్లల కు జీవన నైపుణ్యాలు అందించాలనే తపన ఎంతో స్పష్టంగా కనపడింది.

## 5. Follow up – అనుసరణ

- ➢ కళాశాల యాజమాన్యం సహకారంతో CLAY మొదటి సంవత్సర తరగతుల ప్రణాళిక ను సిద్ధం చేయటం (Jun 2019- Mar 2020)
- ➢ Book Club, Speakers Club లను ఏర్పరిచి, విజయవంతంగా నడిపించేలా విద్యార్థులకు గైడెన్స్ ఇవ్వడం
- ➢ నాయకత్వ లక్షణాలు కలిగిన కొంత మంది outgoing పిల్లలకు సైతం కళాశాల యాజమాన్య సహకారంతో CLAY PRoject లో భాగస్వామ్యులుగా చేయటం

## 6. Event Photos – చిత్రమాలిక



























